అభివృద్ధిని వివరిద్దాం

- అసత్యాలను తిప్పికొడుదాం
- కాంగ్రెస్ నేతల తీరును ఎండగడుదాం
- మంత్రి కేటీఆర్‌ను లక్షకుపైగా మెజార్టీతో గెలిపించుకుందాం
- గంభీరావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, వేదికపై రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, తదితరులు

గంభీరావుపేట, నవంబర్ 1: కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తొమ్మిదిన్నరేండ్లల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరిద్దాం. ప్రతిపక్షాల అబద్ధపు మాటలను క్షేత్రస్థాయిలో తిప్పికొడుదాం. మంత్రి కేటీఆర్‌ను లక్షకు పైగా మెజార్టీతో గెలిపించుకుందాం' అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రతి వంద ఓటర్లకు ఒక్క కార్యకర్త ఇన్‌చార్జిగా వ్యవహరించాలని, అభివృద్ధి, సంక్షేమంతోపాటు నూతన మ్యానిఫెస్టో గురించి వివరించాలని సూచించారు. 2001లో పరిస్థితులు, గులాబీ జెండా పుట్టిన తర్వాత దశల వారీగా మారిన పరిస్థితులు, స్వరాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు. కరంట్, సాగు, తాగునీరు, విద్యా, వైద్యం కోసం ఉమ్మడి పాలనలో ప్రజలు పడిన కష్టాలను ఒక్కసారి మనం వారికి గుర్తు చేయాలన్నారు. అప్పటి, ఇప్పటి పాలనను ఒకసారి ఆలోచించి, అభివృద్ధి చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు అండగా నిలిచేలా ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. నాడు 3 గంటలు, నేడు 5 గంటల కరంట్ ఇస్తామన్న కాంగ్రెస్ నేతల మాటలను తిప్పికొడుతూ, ఆదర్శంగా రాష్ట్రంలో మనం అందిస్తున్న 24గంటల నిరంతర కరెంట్‌పై వివరించాలన్నారు. ధరణితో 95శాతం భూ యజమానులకు మేలు జరిగిందన్నారు. కొంతమంది భూస్వాములు, పెత్తందారులకు ఇబ్బందిగా మారినంత మాత్రాన ధరణి పోర్టల్‌ను తీసివేయాలని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బీమా, సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మి, పెరుగుతున్న పింఛన్లు, రైతుబంధు తదితర పథకాలపై ఓటర్లకు అవగాహన చేయాలన్నారు. వచ్చే నాలుగు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు వస్తాయని, అవి కూడా కీలకమని చెప్పారు. అనంతరం మున్నూరుకాపు సంఘం యూత్ సభ్యులు తోట ఆగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్ కటకం శ్రీధర్, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణ రావు, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లక్కిరెడ్డి లతా రెడ్డి, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, గంధ్యాడపు రాజు, వెంకటియాదవ్ పాల్గొన్నారు.

గడపగడపకూ మన పథకాలు

పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయి. తిరిగి వారికి ఒకసారి గుర్తు చేయాల్సిన బాధ్యత బూత్‌స్థాయి కార్యకర్తలపై ఉంది. హింసకు తావులేకుండా గాంధేయ మార్గంలో కేసీఆర్ హయాంలో రాష్ట్రాన్ని సాధించుకున్నాం. హింసాత్మక ధోరణితో అధికారంలోకి వచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలపై లబ్ధిదారులకు క్లుప్తంగా వివరించాలి. కార్యర్తలు సమన్వయంగా ప్రచారంలో ముందుకుపోవాలి. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం.

- కొండూరి రవీందర్‌రావు, నాఫ్స్‌కాబ్ చైర్మన్

30రోజులు చిత్తశుద్ధితో పనిచేయాలి

మంత్రి కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించేందుకు కార్యకర్తలు చిత్తశుద్ధితో కష్టపడి చేయాలి. ఎన్నికల్లో భాగంగా మనం ఈ 30రోజుల పాటు రామన్న కోసం పని చేస్తే ఐదేళ్లపాటు ఆయన మనకు అండగా ఉంటారు. క్లస్టర్, బూత్‌ల వారీగా ప్రణాళికాబద్ధంగా ప్రచారం చేస్తూ, క్షేత్ర స్థాయి లో పథకాలను వివరించాల్సిన బాధ్యత మనందరిది.

- తోట ఆగయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

సమావేశానికి హాజరైన మండల స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తలు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెద్దలింగాపూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్, నాయకులు

ఇల్లంతకుంట, నవంబర్ 1: మండల కేంద్రం తోపాటు పెద్దలింగాపూర్, ఒగులాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే తెలంగాణలో అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటి మయం అవుతుందని ప్రజలు గుర్తించాలని కోరారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి అధిక మెజార్టీ అందించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండ్ర చందన్, సర్పంచులు గొడిసెల జితేందర్ గౌడ్, కూనబోయిన భాగ్య లక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉప సర్పంచ్ సాదుల్, నాయకులు కూనబోయిన బాలరాజు, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, మీసరగండ్ల అనిల్, భాగయ్య, బాలరాజు తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంటలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

శంకరపట్నం, నవంబర్ 1: కేశవపట్నం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో బుధవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర మాట్లాడుతూ, బ్యాంక్ ఖాతాదారులు ఎవరూ ఆర్థిక మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ వాడేటప్పుడు తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో అధిక వడ్డీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మానకొండూర్ రూరల్, నవంబర్ 1: మానకొండూర్ మండల కేంద్రంతో పాటు చెంజర్ల, కొండపల్కల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి మృతుల కుటుంబాలను బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావుతో పాటు జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే కొండపల్కల మాజీ ఎంపీటీసీ జనగాం శంకర్ గౌడ్ సోదరుడు కొమురయ్య గౌడ్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం అంత్యక్రియల్లో జీవీ రామకృష్ణారావు, జడ్పీటీసీ పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, నాయకులు నెల్లి శంకర్, పిట్టల మధు, ఉండింటి శ్యాంసన్, దండబోయిన శేఖర్, బాలకృష్ణ ఉన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

- కరీంనగర్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 1: మండలంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్లు, కారోబార్లతో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వారంలోగా అన్ని గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే పారిశుధ్యానికి సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి లత, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల పంచాయతీ అధికారులు కిరణ్ కుమార్, నర్సింహారెడ్డి, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ రమేశ్, ఫెసిలిటేటర్ వెంకటేశ్, ఆయా మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్లు, కారోబార్లు పాల్గొన్నారు.

మళ్లీ విజయం మనదే

- బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి
- ఈ 30 రోజులు నా కోసం పని చేయండి
- రాబోయే ఐదేండ్లు మీ కోసం మరింత సేవ చేస్తా
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- ఎన్నరుపుపల్లిలో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన రసమయి

రహీంఖాన్‌పేట జీపీ పరిధిలోని ఎన్నరుపుపల్లిలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, నవంబర్ 1: 'తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ హయాంలోనే ఎనలేని అభివృద్ధి జరిగింది. మళ్లీ విజయం మనదే. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తం' అని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ 30 రోజులు తన కోసం పని చేయాలని, రాబోయే ఐదేండ్లు మీ కోసం మరింత చేస్తానని విజ్ఞప్తి చేశారు. ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్నరుసుపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారికి రసమయి వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఎన్నరుసుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న సమయంలో ఇతర పార్టీల నాయకులు గూలాబీ గూటికి చేరుకోవడం సంతోషకరమన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని, తనను మరోసారి గెలిపించాలని కోరారు. తొమ్మిదిన్నర ఏండ్లల్లో ఎంతో అభివృద్ధి చేశానని.. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. తర్వాత రంగంపేట జీపీ పరిధిలోని మ్యాకోనిపల్లిలో ఓ శుభకార్యానికి హాజరై గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరించారు. మరోసారి నువ్వే ఎమ్మెల్యే అవుతావంటూ.. ఓ వృద్ధురాలి దీవించగా రసమయి ఆప్యాయంగా అక్కున చేర్చుకొని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, సర్పంచులు ముత్యం అమర్‌గౌడ్, బిల్లవేని పరశురాం, ఎంపీటీసీలు ఒగ్గ నర్సయ్య, గొట్టెపర్తి పరశురాం, నాయకులు కూనబోయిన బాలరాజు, రఘు, భాస్కర్, తిరుపతి పాల్గొన్నారు.